తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
19 నవంబర్ 2025
పేజీలు : 08





## రైతులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతుల సమస్యలు తెలుసుకునేందుకు జిల్లా పర్యటన

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో పత్తిని అమ్ముకోవడానికి వచ్చిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్నాయని టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చి పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డులో పత్తిని అమ్ముకోవడానికి వచ్చిన పత్తి రైతులతో ఆయన స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేటీఆర్ తో విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పత్తి పంట ఆదిలాబాద్ జిల్లాలో పండుతుంది. కానీ పత్తి పండించిన రైతన్నకే ఈ ఆ పత్తిని అమ్ముకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. దానికి కారణం కేంద్ర ప్రభుత్వం మైచర్ పేరుతో కొండీలు పెడుతుందన్నారు. దీంతో మైచర్ విధానం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 12% మైచర్ విధానం అమలులో ఉంచడం వల్ల రైతులు పెద్ద మొత్తంలో మోసపోతున్నారన్నారు. ఈ మైచర్ వెంటనే ఎత్తివేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉండి పోరాటాలు చేస్తామన్నారు. కేటీఆర్ తొ పాటు, బోథ్ ఎంఎల్ఏ అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వామ్మో.. చలిపులి!



- ఉదయం 10. 00 గం.లు దాటిన తొలగని మంచు దుప్పట్లు...
- రాత్రి వేళల్లో మరింత కనిష్టంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు...
- ఉదయం, రాత్రి ప్రయాణ సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి...

**మంగపేట నవంబర్ 18(జనంసాక్షి) :** ఏజెన్సీ గ్రామాల్లో రోజు రోజుకు చలి తీవ్రత పెరిగిపోతున్నది. ఉదయం 10 గం.ల సమయం దాటిన మంచు దుప్పట్లు అమ్ముకునే ఉంటున్నాయి. ఉదయంతో పోలిస్తే రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత కనిష్ట స్థాయికి పడిపోవడంతో పిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో మరింత చలి తీవ్రత పెరగడంతో మిగతా 7లో..



## వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

- జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 18 (జనంసాక్షి):** జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-25 సం.కు సంబంధించి "జల సంచాయ్ -జన్ భాగీదారి 1.0 అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కింది. మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్ధరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని మిగతా 7లో..

## ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

- పోటీల్లో యువత చురుకుగా పాల్గొనాలి
- అంచెలంచెలుగా ఎదిగి పేరు తీసుకురావాలి
- ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (జనంసాక్షి):** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్రీడల శాఖ జిల్లా అధికారి చిర్ర రఘు, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, సమ్మయ్య, చల్లా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ ఖ్యాతి

- జాన్ బాగిదారి అవార్డు నిర్మల్ కు రావడం అభినందనీయం : జిల్లా కలెక్టర్

**నిర్మల్ బ్యూరో, నవంబర్18,(జనంసాక్షి) :** జాతీయ వేదికపై మరోసారి నిర్మల్ జిల్లా ప్రతిష్టను చాటుకుంది. దేశవ్యాప్తంగా జల సంరక్షణ, ప్రజల భాగస్వామ్యంతో సాగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డును నిర్మల్ జిల్లాకు ప్రకటించింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ అవార్డును స్వీకరించారు. మిగతా 7లో..



## ఆర్డీవో కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 18 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు , శ్రీయుత జిల్లా కలెక్టర్ జనగామ జిల్లా గారి సూ చనల మేరకు స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న మంగళవారం కార్యా లయ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల నీరోదక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్ర మంలో డివిజనల్ పరిపాలన అధికారి డి శంకరయ్య, నాయబ్ తహసీ ల్దారు వేణు కుమార్, సీనియర్ సహా యకులు డి ఉపేందర్, శ్రీనివాస్, జూనియర్ సహాయ కులు వినయ్, స్రుజన్ కుమార్, బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్, టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి వెంకటేశ్వర్లు, శ్రీమతి సువార్త, అలాగే కార్యాలయ సబార్డినేటర్లు సారయ్య, అశోక్, సురెందర్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం



**నడికూడ, నవంబర్ 18 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలం పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల బృందం మంగళవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ క్యాంపెనింగ్ 5.0 అమలు, పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించి పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రవికాంత్ రావు, సీఎంవో బద్దం సుదర్శన్ రెడ్డి, నడికుడ మండల విద్యాధికారి హనుమంతు రావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సతీష్ ,ఉమా, పద్మ, కవిత, ప్రదీప్ పాల్గొన్నారు.

## చలి తీవ్రతలో పూజరులకు దుప్పట్ల పంపిణీ



**నిర్మల్ బ్యూరో, నవంబర్18, (జనంసాక్షి):** చలి తీవ్రత పెరుగుతున్న వేళ కరిపే అజయ్ శ్రీగండి రామన్న దత్త సాయి ఆలయ పూజారులకు మంగళ వారం దుప్పట్లు పంపిణీ చేశారు.గత మూడు రోజులుగా నిర్మల్లో చలి తీవ్రత పెరగడంతో పూజరుల ఇబ్బందులను గుర్తించి మానవతా దృక్ప థంతో తాను పూజారులు తన కుటుంబ సభ్యులవలె తోచిన సహాయం అందిస్తున్నానని పేర్కొన్నారు. సేవాభావాన్ని అభినందించారు. ఈసందర్భం గా సాయి దీక్ష సేవా సమితి, ఆలయ అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అజయ్ మానవతా హృదయాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి సందేశాన్ని పంపిస్తాయని అన్నారు.చలి కారణంగా ఇబ్బందులు పడుతున్న పూజారులకు ఈ సహాయం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు.

# విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించడం అభినందనీయం

- విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది
- ఆటో సౌకర్యం కల్పించడంతో బడిబాట పట్టిన విద్యార్థులు
- ఈ విద్యా సంవత్సరం ముగింపు వరకు కొనసాగిస్తున్నామని వెల్లడి



**మంగపేట నవంబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని ముక్కుడు పోచమ్మ తల్లి ఆలయ సమీపంలో ఉన్న పోచమ్మగూడెం కు చెందిన 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయ బృందం. మంగళవారం కోమటిపల్లి ప్రధానోపాధ్యాయులు సారయ్య ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ ల పోచమ్మగూడెం ను సందర్శించారు. అనంతరం వారు 20 మంది విద్యార్థుల విద్యా ప్రమాణాలను, ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని వారు గూడెంలో సరైన పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులను కొమటిపల్లి పాఠశాలలో చేర్పించినట్లు వారు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ముగింపు వరకు ప్రతిరోజు విద్యార్థులను ఆటోను ఏర్పాటు చేసి పాఠశాలకు తీసుకెళ్లడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ లు ఉపాధ్యాయులను అభినందించారు. ఇలా ఉపాధ్యాయులే స్వయంగా ఆటోను ఏర్పాటు చేసి విద్యార్థులను పాఠశాలకు తరలించే విధంగా కృషిచేసిన ఉపాధ్యా యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 18 ( జనం సాక్షి) :** మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యం అని, మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చి వారి జీవితాలలో వెలుగు లు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని రిజర్వాయర్లలో వదిలే చేప పిల్లల సైజ్ పెద్దగా ఉండాలని, 6 నెలలలో కిలో సైజ్ వచ్చే విధంగా ఉన్న చేప పిల్లలను మాత్రమే విడుదల చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ లలో ఉచిత చేపిల్లల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై రిజర్వాయర్ల లో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టుకింద అత్యధిక రిజర్వాయర్లు ఉన్నా యని వాటిల్లో చేపలపెంపకానికి అనువుగా ఉంటాయ ని ఈ అవకాశాలను ముదిరాజ్ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లోని మత్స్య కారులకు ఉపాధి అవకాశాలు కల్పించా లని, వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చాలనే ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణి చేస్తోందని అన్నారు. అశ్వరావుపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు స్వంతంగా చేపలు పట్టి అమ్ముకోవాలని కాంట్రాక్టర్ కి ఇవ్వడం వల్ల సంఘం సభ్యులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని సూచించా రు. అశ్వరావుపల్లి గ్రామానికి అన్ని వైపులా బిటీ రోడ్లు మంజూరు అయ్యాయాని తెలిపారు. 12కోట్లతో రఘునాథపల్లి, వెల్ది, అశ్వరావుపల్లి, గిద్దబండ తండా నుండి తాటికొండ వరకు బిటీ రోడ్డు మంజూరు అయిం దని, అలాగే మండలంలోని అన్ని తాండలను కలుపు తూ 13కోట్లతో బిటీ రోడ్డు మంజూరు అయిందని ఈ రోడ్లన్నింటిని వేసవిలోపు పూర్తి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో, నాపై ఉన్న గౌరవంతో అత్యధికంగా 1400 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మత్స్య సొసైటీ జిల్లా చైర్మన్ నీల రాజు,ఆర్డివో, డిఎఫ్ఓ,ఇతర అధికారులు, ఆయా మాడలాల నాయకులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి



**పరకాల, నవంబర్ 18 (జనంసాక్షి):** సమాజం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశానుసారం సిబ్బంది చే మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఢీకొనడంతో అంబేద్కర్ విగ్రహం నేలమట్టం



**మహదేవపూర్ నవంబర్ 18 (జనం సాక్షి)** లారీ అతివేగంతో వచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని ఢీకొనడంతో విగ్రహం నేలమట్టం కావడం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే భూపాల్ పల్లి నుండి మహదేవపూర్ మండలంలోగల ఇసుక క్వారీకి వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంతో రావడంతో మహదేవపూర్ మండలకేంద్రంలోఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఢీకొనడంతో అంబేద్కర్ విగ్రహం కుప్పకూలి నేలమట్టం కావడం జరిగింది. లారీ డ్రైవర్ కు గాయాలు కావడంతో హాస్పిటల్ కి తరలించినట్లు సమాచారం.రహదారిపై వచ్చే వాహనాలు కొద్దిసేపు రహదారిపై నిలిచిపోయినవి. సంఘటన స్థలానికి ఎస్సై పవన్ కుమార్ చేరుకుని వాహనాల ట్రాఫిక్ జామ్ కాకుండాపంపించడం జరిగింది.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**నడికూడ, నవంబర్ 18 (జనం సాక్షి)**బీ హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారముగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు టీచర్ భీముడి లక్ష్మి, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# 4000 కిలోమీటర్లు సైకిలింగ్ చేసిన వారికి ఘన స్వాగతం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 18 (జనంసాక్షి):** కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ 16 రోజుల లో పూర్తి చేసి వస్తున్న మన వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు, రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్ వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరు కున్నారు.ఆసియా లో అతి కష్టమైన మరియు పెద్దది ఈ సైక్లింగ్ రూట్. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఫిట్ ఇండియాలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆఫర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇండియా లో మొట్ట మొదటి సారిగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ ఎక్స్పిడేషన్. "ఏ రైడ్ ఫర్ యూనిటీ"ఇండియా 31 స్టేట్స్ నుంచి దాదాపు 3000 వేల మంది సైక్లిస్ట్ అప్లై చేసుకోగా 150 మందిని ఎంపిక చేశారు. ఈ రైడ్ ఆర్గనైజ్డ్ డేర్ 2 గేర్ వారు రోజుకు దాదాపు 250 కి మీ దూరం ప్రయాణించే విధంగా ప్లాన్ చేశారు. ఈ సాహసం గురించి వారి మాటల్లో...కాశ్మీర్ నుంచి ప్రయాణం మొదలు జమ్మూ చేరుకోవడం కాశ్మీర్ అందాలు అదొక అందమైన అనుభూతిని కలి గిస్తుంది. జమ్మూ, దొప్రా,ఢిల్లీ కి మూడవ రోజు చేరుకొని మరుసటి రోజు గేట్ వే ఆఫ్ ఇండియాగా మీదుగా పింక్ సిటీ జైపూర్ చేరుకొని అక్కడి పింక్ సిటీ అం దాలు, వారి వేష ధారణ చూస్తూ ఉదయపూర్ నుండి గోద్రా చేరుకొని మరుసటి రోజు "స్టాచ్యూ ఆఫ్ యూనిటీ" సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ నీ సంద ర్శించడం జరిగింది. అక్కడి నుండి ధోలే, బీడ్ నుంచి మహారాష్ట్ర సోలా పూర్ అక్కడి నుండి కర్ణాటక ఇల్కల్ , సిరా, తమిళనాడు లోని ధర్మపురి, దిండిగల్ నుండి గమ్యస్థానం కన్యాకుమారి చేరుకోవడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు.అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన వరంగల్ ట్రైసిటీ సైక్లిస్తులు చంద్రశేఖర్ రెడ్డి,రవికుమార్, గోపి, జయరాజు, విద్యాసాగర్లు ,ఇతర మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

# బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన



**కాటారం, నవంబర్ 18 (జనంసాక్షి):** జయశంకర్ జిల్లా కాటారం మండలం కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో మండల పరి పాలన అధికారి ఆదేశాల మేరకు మంగళవారం బాలుర కళాశాలలో అవగా హన సదస్సు నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, సఖి టోల్ ఫ్రీ నెంబర్ 181 ల గురించి వివరించారు. మాదకద్రవ్యాలు, గంజా యి, డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడుతున్నారని పేర్కొన్నారు. మహి ళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యలు, నేరాలు వాటి నిర్మూలనకు తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలుపై భరోసా టీమ్ అవగాహన కల్పించారు. సాంస్కృతిక కళాకారుల బృందం శిరీష, సుమలత, రాధిక, మహేందర్ , కమ్మల ప్రవీణ్ కుమార్, నాగమణి, స్వాతి, మధుబాబు, కుమార్ బృందం వారి చేత పాటల రూపంలో చదువు విలువ, మత్తులో యువత పడే బాధలు చక్కగా వివరించారు. డిహెచ్ఈడబ్ల్యు అనూష మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బాల్యవివాహాల వలన జరుగు అనర్థాల గురించి అర్థమయ్యే విధంగా వివరించారు.అలాగే జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ గుర్రం తిరుపతి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా విద్యా, వైద్యం, ఆర్థికంగా సంబంధించిన అవసరాలు ఎలా పొందాలో వివరించారు. ఎన్జీఓ మెంబర్ శ్రీలత, సఖి మెంబర్ మాధవి 181 టోల్ ఫ్రీ నెంబర్ అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్ , వైస్ ప్రిన్సిపాల్ మాధవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య , నాగమణి, సంపత్, స్వప్న, సంతోష్, గోపాలకృష్ణ, వెంకట్రామిరెడ్డి, రాజు, కోచ్ వెంకటేష్ , ఏఎన్ఎం ప్రీతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పిలుపు

**మహబూబాబాద్, నవంబర్ 18 (జనంసాక్షి):** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల విక్రయం, కొనుగోలు, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో డ్రగ్ నిరోధకతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత, సీడీపీఓ శిరీష, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గుగులోత్ దేశీరాం, బీసీ, ఎస్సీ, మైనారిటీ శాఖల అధికారులు బి. శ్రీనివాసరావు, శ్రీనివాస్, మెప్మా అధికారిణి విజయ, అంగన్‌వాడీ టీచర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్‌తో పాటు పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 18 (జనంసాక్షి) :** హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కడియం శ్రీహరిని సోమవారం స్టేషన్ ఘన్పూర్ మండ లంలోని మీదికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదునూరి రాజు ఆధ్వర్యంలో మీదికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగు కుమార్ మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీదికొండ గ్రామంలో సమాధుల కాడికి పోయే దారి ఇబ్బందిగా ఉంది అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకు పోగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సిసి రోడ్డును మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏదునూరి రాజు,కాంగ్రెస్ నాయకుడు జోగు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై

## స్టూడెంట్స్‌కు అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాఠశాలలో మంగళవారం షీ టీమ్ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ కు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలల రక్షణ చట్టం(పోక్సో), బాలలపై జరిగే దుర్వినియోగం, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, సమాజంలో జరిగే మంచి, చెడులు వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్టూడెంట్స్ అనుమానాస్పద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, వెంటనే ఎవరికి చెప్పాలి అనే విషయాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ఏదైనా ప్రమాదం లేదా అసౌకర్యం ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని షీ టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు

## స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 18 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సి పాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని స్టేషన్ ఘన్ పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రం లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న మంగళవారం మున్సిపల్ కమిషనర్, ఇంజనీ రింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి సంబంధించి పలు అభివృద్ధి పనుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఈ అభివృద్ధి పనులకు టెండర్లను పూర్తి చేయించి త్వరిత గతిన అభివృద్ధి పనులను చేపట్టి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయించాలని ఈసందర్భంగా రెవెన్యూ డివిజన ల్ అధికారి వెంకన్న అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, ఇంజ నీరింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞ

## సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్




**ఆత్మకూరు, నవంబర్ 18 (జనంసాక్షి):** ఆత్మకూరు మం డలంలో కేజీబీవీ కళాశాలలో మాదక ద్రవ్యాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ ప్రహ సిత్ సైకియాట్రిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి గంజాయి ,కొకెన్, సిగరెట్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు అయినా, వాటి నుండి విముక్తి పొందడానికి 14416 టెలీమానాస్ కి కాల్ చేసి మీ సమ స్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి, మెడికల్ ఆఫీసర్ కె స్పందన,పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ పుష్పలీల, సూపర్వైజర్ సంపత్, రాజ్యలక్ష్మి,ఏ ఎన్ ఎమ్ సునీత ఆశ కార్య కర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పొగమంచులో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు

**ములుగు ప్రతినిధి,నవంబర్ 18(జనంసాక్షి):** మండలంలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరిగి ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ కారణంగా రహదారులపై విజిబిలిటీ తగ్గిపోవడంతో ప్రయాణికులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర రావు సూచించారు. వాహనదారులు, మండలం లోని లారీ యజమానులు మరియు ఇతర ప్రాంతాల నుండి ఇసుక రవాణా కోసం వచ్చే లారీలు ఎవ్వరూ రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయకూడదని, వాహనం ఆపిన సమయంలో తప్పనిసరిగా పార్కింగ్ లైట్లు ఆన్ చేసి ఉండాలని, వాహనాలకు అన్నివైపులా రేడియం స్టికర్స్ అంటించాలని, వాహనాలకు హై భీం లైటింగ్ మరియు ఫాగ్ లాంప్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి. పరిమితికి మించి వేగంతో ప్రయాణించడం మానుకోవాలని, అదేవిధంగా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, భద్రతా నియమాలను పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. వీలైనంత వరకు రాత్రులు ప్రయాణించడం మానుకోవాలని, అత్యవసరమైతే అన్ని రకాల నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని తెలిపారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే అంబేద్కర్ విగ్రహం నేలమట్టం

### ఎమ్మార్పీఎస్ నాయకులు



**మహాదేవపూర్ నవంబర్ 18 (జనంసాక్షి):** లారీ డ్రైవర్ల కు అడ్డు అదుపులేక మద్యం సేవించి నిర్లక్ష్యముతోనే లారీలు అతివేగంతో నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు యాక్సిడెంట్లు జరుగుతున్నవని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగాల రామయ్య. ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మెరుగు లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇసుక లారీల డ్రైవర్లు మద్యం సేవించి అతి వేగముగా నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు యాక్సిడెంట్లు చోటు చేసుకోవడం జరుగుతుందని. ప్రభుత్వము కానీ ప్రభుత్వ అధికారులుకాని వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం లేదని డ్రైవర్ల ఆజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదాలు స్తంభవించడం జరుగుతుందని లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే అంబేద్కర్ విగ్రహాం నేలమట్టం కావడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం కూలగొట్టిన వారిపై అధికారులు చర్యలు తీసుకుని మళ్లీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు లింగాల రామయ్య. మెరుగు లక్ష్మణ్. మంతిని రవితేజ. మెరుగు నరసింహ స్వామి. మోతే సాంబయ్య. బుర్రి శివరాజ్. ఉన్నారు.

## హలో మాల - చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**ఏటూరునాగారం, నవంబర్ 18(జనంసాక్షి):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జాతీయ మాల మహానాడు ములుగు జిల్లా నాయకులు కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందని, మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ, రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాదరి రామయ్య, వేల్పుల సమ్మక్క, సూడిది లక్ష్మీ, నరసయ్య, పెంచికల లక్ష్మీనారాయణ, మాదరి మధు, మాదరి రాంబాబు, దాసరి కుష్ కుమార్ పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం లభ్యం



**ములుగు, నవంబర్ 18(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో లెజెండ్ వైబ్రిడ్జ్ వెనుకల గల నీటి మడుగులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం ఉన్నట్లు మున్సి పాలిటీ సిబ్బంది అయిన పిన్నిటి రజినీకర్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేశారు. అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి యొక్క వయస్సు దాదాపు 50 సంవత్సరాలు ఉంటుంది, బారి తెల్ల గడ్డంతో , తెల్ల చొక్కా ధరించి ఉన్నాడు. ఈ మగ వ్యక్తి యొక్క శవాన్ని మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో ములుగు గవర్నమెంట్ ఆసుపత్రిలోని మార్చురీ గది నందు భద్రప రచడం జరిగిందని, ఇట్టి పై లక్షణాలతో గుర్తు తెలియని వ్యక్తి ఎవరికైనా తెలి సినట్లు అయితే ములుగు ఎస్సై(8712670081) కి కాని లేదా ములుగు పోలీస్ స్టేషన్ (8712670082) నందు కానీ సమాచారం అందించాలని తెలియ చేశారు.

## వరద నీరు వెళ్ళిపోవడానికి సైడ్ కాలువల నిర్మాణం

### 28వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శన



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 18(జనంసాక్షి):** వరద నీరు వెళ్ళిపోవడానికి సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు.మంగళ వారం బల్దియా పరిధి లోని 28వ డివిజన్ ప్రాంతం లోగల సంతోషిమాత కాలనీ సంతోషిమాత కాలనీ ఫేజ్ 2 పోతన నగర్ స్మశాన వాటిక ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోతన నగర్ స్మశాన వాటిక గోడ కూలినందున వెంటనే నిర్మించాలని ఎన్టీఆర్ నగర్ నుండి వచ్చే వరద నీరు వెల్లిపోవడానికి సైడ్ కాలువలను ఏర్పాటు చేయాలని వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డివిజన్ లో ఉన్న చెత్త కుప్పలను తిప్పర్ల ద్వార తరలించాలని ఈ సందర్భం మేయర్ ఎం హెచ్ ఓ కు సూచించారు.ఈ కార్యక్రమం లో భద్రకాళి ఆలయ ధర్మకర్త ఓరుగంటి పూర్ణ, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ లు రవి కుమార్, మాధవి లత, డిఈ రాగి శ్రీకాంత్, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి హైస్కూల్‌లో 24 సైకిళ్ల పంపిణీ

**భీమదేవరపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి):** కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని.భీమదేవరపల్లి గ్రామ హైస్కూల్ విద్యార్థులకు మోడీ గిఫ్ట్‌గా 24 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ఎంఈఓ సునీత రాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో బండి సంజయ్ ఆశయాలకు నిలువెత్తు నిదర్శనాలుగా నిలవాలని అన్నారు. ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు దేశంలోని సాధారణ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయని ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి బండి సంజయ్ చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ,త్వరలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 'మోడీ కిట్' స్కూల్ బ్యాగులు అందజేయనున్నట్టు తెలిపారు.అలాగే ప్రస్తుతం 7,8,9వ తరగతుల్లో ఉన్న విద్యార్థులకు రాబోయే మూడు సంవత్సరాల్లో సైకిళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్,ఉపాకోయిల కిషన్,పొడేటి బిక్షపతి, బొల్లంపల్లి శ్యామ్,దాట్ల మధుకర్,తాళ్లపెల్లి సతీష్ పాల్గొన్నారు.




## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్‌డిఓ గణేష్ ఆకస్మికంగా తనిఖీ



**పెద్దవంగర నవంబర్ 18 (జనంసాక్షి)** సాదా బైనామ ఫైల్స్ కంప్లీట్ చేయాలని రెవిన్యూ డివిజన్ అధికారి గణేష్ అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. మండలంలోని గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల గూర్చి తహసిల్దార్ మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనమ దరఖాస్తులను పరిశీలించి పూర్తిచేయాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల జిపిఓల సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పలు రెవెన్యూ విషయంలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లస్కర్ జిపిఓ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎస్ఐ మాలోత్ సురేష్



**నర్సింహులపేట, నవంబర్ 18 (జనంసాక్షి):** సమాజాన్ని మత్తు పదార్థాల నుండి విముక్తి చేయాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని చౌరస్తాలో మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నివారించేందుకు , తగ్గించేందుకు ప్రజలతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఐ సురేష్, యువత , విద్యార్థులు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగా హన కలిగి ఉండాలని సూచించారు. "ఒకసారి మత్తుకు బానిసైతే వారి విలువైన జీవితం నాశనమవుతుంది," అని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

## డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్

### మాదక ద్రవ్యాల నిరోధకం పై సామూహిక ప్రతిజ్ఞ



**ఏటూరునాగారం,నవంబర్ 18(జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ఏటూరునాగారం నందు మాదకద్రవ్యాల ప్రతిభంధక విభాగం ఆధ్వ ర్యంలో నషా ముక్త్ భారత్ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కమిషనరేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిరో ధకం పై విద్యార్థులు , అధ్యాపకులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సన్స్ గా ఎ శ్రీని వాస్ సిఐ, రాజేష్ కుమార్ ఎస్ఐ, టివి సూరి ఎస్ఐ మంగపేట, బాలుర హాస్టల్ వార్డెన్ వెంకటేష్, హాజరై మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ సెల్ కన్వీనర్ సిహెచ్ వెంకటయ్య, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, రాజశేఖర్, భావన, శ్రీధర్, భాస్కర్, భారతి, శ్రీకాంత్ అధ్యాపకేతర బృందం, పోలీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంకులో 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు

- ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 18 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లాలోని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారంహనుమ కొండ లోని డీసీసీ బ్యాంక్ లోని ఆడిటోరియంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అతిథిగా టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భం గాజిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సహకార సంఘాలు, సమాఖ్యలు కలిసికట్టుగా ఉన్నప్పుడే సహకార వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యక్తులు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. సహకార రంగంలో ఏర్పాటైన అమూల్ విజయ ప్రస్థానం గురిం చి కలెక్టర్ ప్రస్తావించారు. పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి అమూల్ అనేది ఎంత పెద్ద బ్రాండ్ అనేది అందరికీ తెలుసునని, వర్గీస్ కురియన్ ప్రోత్సా హంతో 250 మంది రైతులతో అమూల్ కోఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈరోజు మన దేశం పాల ఉత్పత్తి ఎగుమతిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. సహకార సొసైటీతోనే ఈ ఘనత లభించిందన్నారు. అనంతరం టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ దేశంలో సహకార వ్యవస్థ విజయవం తంగా సాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ ఆదర్శంగా సాగుతుందన్నారు. సహకార సంఘాలు, సహకార బ్యాంకులు లాభాలబాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులకు వరంగల్ డీసీసీబితో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది డీసీసీ బ్యాంక్ లు రుణాలను అందించి అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సహకా ర సంఘాల సిఎండి అన్నపూర్ణ మాట్లాడుతూ కమర్షియల్ బ్యాంకుల మాదిరిగానే సహకార బ్యాంకులు విజయవంతంగా సేవలు అందించాలన్నారు. డీసీసీబి సీఈవో వజీర్ సుల్తాన్ మాట్లాడుతూ తమ సంస్థల రుణాలతోనే పలు మహిళా సమాఖ్య లు విజయవంతంగా నడుస్తున్నాయని, స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాబార్డు డిజిఎం చంద్రశేఖర్, హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

- డ్రగ్స్ రహిత ములుగు జిల్లాను నిర్మిద్దాం
- తుల రవి జిల్లా సంక్షేమ అధికారి




**ములుగు ప్రతినిధి, నవంబర్ 18(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో "నషా ముక్త్ భారత్ అభియాన్" 5 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మరియు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహిరంగ అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి తుల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు. చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల కూడా చాలా మంది సిగరెట్, గంజాయి వంటి డ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉందని, ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వారు నుండి దూరం కావడం చాలా కష్టం, సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది. ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉందని, ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే %u+ూచీదీ% టిజిఏఎన్బి, నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్రదించాలని అన్నారు. ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురుచూస్తుంది దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ, నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని, డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోవడం కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారు అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న వారిపై, స్నేహితులపై ఓ కన్ను వేసి ఉంచాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా వారికి కౌన్సిలింగ్ చేయాలని, లేనిచో టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రతి ఒక్కరికీ సూచించారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారాత్మక ధోరణిలో పసి పిల్లలకు చాకొలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహి%శీ%చడం జరుగుతుందని అన్నారు. కావున యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుంది అని అన్నారు. రాష్ట్రం లో కాని, దేశంలో కాని చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులపై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్నవారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో అంతా భాగస్వాములం అవుతామని కమ్యూనిటీ ఎడ్యుకేట్ డి అనూష ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా సంఖ్య అధికారి తుల రవి, ములుగు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత లతో కలిసి జెండా ఊపి డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ప్రత్యేక ర్యాలీని ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విచ్చేసిన దాదాపు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు, యువత, ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మహిళాభివృద్ధి 0 శిశు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది తదితరులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నుండి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా ఇంచార్జ్ నాగేంద్ర, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డిసిపియు, సిహెచ్ఎల్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికార యంత్రాం గం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 18 (జనంసాక్షి):** భారత విప్లవోద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాల రాజు తెలిపారు. ఖిలా వరంగల్ పడమరకోట లోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పోస్టర్ ఆవిష్కరించారు. కామ్రే డ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 19వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది .లిఈ సభకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని కేంద్ర కమిటీ సభ్యులు వీకే పటోలి ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు వేముల పల్లి వెంకటరామయ్య ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ప్రసాద్ తెలంగాణ కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు బి ప్రదీప్ ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్, జి ఝాన్సీ నాయకురాలు వి సంధ్య తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పుల్లారెడ్డి రచించిన వివిధ గ్రంథాలలోని కొన్నింటిని కూర్పు చేసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఏరిన రచనలులి అనే పుస్తకావిష్కరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు అయిత యాకయ్య ఎండి అక్బర్ ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### తహసిల్దార్ రాణి



**నడికూడ, నవంబర్ 18 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను తాసిల్దార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాణి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. ఆఫీసు సిబ్బంది అంగన్వాడి టీచర్లు అనిత, సంపూర్ణ, కళావతి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**గణపురం , నవంబర్ 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా సాంస్కృతిక సారథులు మైస య్య, ఎర్రన్న కళా బృందం ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై మంగళ వారం అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమా ర్, కళా బృందం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడారు. బాల్య వివాహా లు చేయడం చట్టరీత్యా నేరమని, 18ఏళ్లలోపు బాలికకు వివాహం చేస్తే శిక్షార్హులవుతారని అన్నారు. బాలికలు విద్యనభ్యసించడం ద్వారానే మెరుగైన భవిష్యత్తును పొందగలరని, ఆర్థికంగా, సామాజికంగా బలోపే తం కావచ్చని అన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం, తల్లీబిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఎవరికైనా బాల్య వివాహం గురించి తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు.

# అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

- పంపిణీ చేసేంతవరకు పేదలకు అండగా జాతీయ మాల మహానాడు.
- జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్
- 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.



**తొర్రూరు , నవంబర్ 18.( జనం సాక్షి)** : తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేసే వరకు పేదల పోరాటానికి అండగా జాతీయ మాల మహానాడు ఉంటుందని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ అన్నారు.. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం 5వ రోజు దీక్షలకు సంఘీభావంగా మాల మహా నాడు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం హాజరయ్యి సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ మాల మహానాడు కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టి మల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ లు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలో 7 నెలలుగాల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దశలవారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలను అధికారులు గానీ కాంగ్రెస్ పార్టీ గాని పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం నిర్మించిన టువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత నాలుగు సంవత్సరాలుగా పంచకుండా జాప్యం చేయడమేంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని గ్రామాలలో పిల్ల పంపిణీ అయిపోయిందని పట్టణ ప్రాంతంలో మాత్రం ఆపడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా అన్నారు. తొర్రూరు లో ఉన్న 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించి వెంటనే పంపిణీ చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అయినా మాల మహానాడు సంఘం సపోర్టు పూర్తిస్థాయిలో ఉంటుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా జరిగే ప్రతి కార్యక్రమానికి మా భాగస్వామ్యం ఉంటుందని వారు పేదలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచకుంటే అన్ని పక్షాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనుక దుర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సిపిఎం పార్టీ సభ్యులు దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, మాలమహానాడు నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి ఎనమాల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, గంపల ప్రవీణ్, కుమార్, వెంకటేశ్వర్లు, నూనె ప్రవీణ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, మంజుల, భవాని, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు దస్తరి భాగ్య, గాజుల లక్ష్మి, గౌసియా, యాకమ్మ, భారతమ్మ, ఈశ్వరమ్మ, మోతె చైతన్య, శోభ, సునీత, ఎల్లమ్మ, రేవూరి శ్రీను, శ్రీహరి, మురళి, మంగళపల్లి కృష్ణ, నరసింహా, కొలిపాక సతీష్, గరుగు అయిలమ్మ, బొమ్మకంటి నాగరాణి, రావుల శ్రీహరి, మాలి వెంకన్న, గుజ రవి, నారాయణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మోడల్ స్కూల్లో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం....ఎస్ఐ చల్ల రాజు



**ములుగు/వెంకటాపూర్,నవంబర్ 18(జనంసాక్షి):** మంగళవారం రోజున వెంకటాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మోడల్ స్కూల్లో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లల ను ఉద్దేశించి మారక ద్రవ్యాలు వల్ల జరిగే పరిణామాల గురించి వివరిం చడం జరిగింది.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది.ఎవరైనా మత్తు పదార్థాలు సేవించడం కానీ అమ్మటం గాని చేసినట్లయితే సమాచారం అందించవ లసిందిగా సూచించడం జరిగింది.మోడల్ స్కూల్ పరిసరాలలో ఎవరైనా తుంటరి చేష్టలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం చర్య తీసుకోబడును అని విద్యార్థులకు తెలుపడం జరిగింది.

# సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రాఫ్ట్ వర్క్ షాప్



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 18 (జనంసాక్షి):** హనుమకొండ కు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 23 ఆదివారం రోజు ఉద యం 9-11 గంటల వరకు మాస్టర్జీ హై స్కూల్, కిషన్ పుర, హను మకొండ నందు నర్సరీ నుండి పదవ తరగతి చిన్నారుల వరకు క్రాఫ్ట్ వర్క్ షాప్ నిర్వహిస్తూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు... రెండు గంటల వ్యవధి లో 4 విభాగాలుగా వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, పాల్గొన్న అందరికీ మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్, చక్కని ప్రతిభ చూపించిన వారికి ప్రత్యేక బహుమతులు అందిస్తున్నామని, చిన్నారులలో దాగున్న సృజనాత్మకత వెలికి తీయడానికి ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 8143643337 లో సంప్రదించవచ్చని అన్నారు..

# గంజాయి మాదక ద్రవ్యాలకు బానిసై విలువైన జీవితాలను ఆగం చేసుకోవద్దు

– ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 18 (జనంసాక్షి) :** యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకోవద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు అన్నారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిపీఈవో జనగామఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఘన్పూర్ సీఐ భాస్కర్ రావు ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి, మాదక ద్రవ్యాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా గంజాయి, మాదక ద్రవ్యాల నీరోదకంపై విద్యార్థులచే ప్రతిజ్ఞచే యించారు.ఈసందర్భంగా ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఘన్పూర్ సీఐ భాస్కర్ రావు మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల విని యోగంవల్ల శారీరక,మానసిక నష్టాలను వివరించారు. యువత గంజాయి,మాదకద్రవ్యాలకుదూరంగా ఉండా లని అన్నారు. జనగామ జిల్లాను గంజాయి రహిత, డ్రగ్స్ రహిత జిల్లా గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు ముందుండాలని అన్నారు. గంజాయి,మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్థులు సహకరించి ఎలాంటి అక్రమ కార్యకలాపాలు కనిపించిన వెంటనే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి పోచయ్య, ఎక్సైజ్ శాఖ ఎస్సైలు నరేష్, వేండి దస్తగిరి, ఎన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం అప్పగించడం లేదని ఎమ్మెల్యే కి వినతిపత్రం మల్లయ్య

**చిట్యాల, నవంబర్ 18 (జనంసాక్షి):** మంగళవారం రోజు మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మూడు సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించి ప్రారంభించినప్పటికీ అంబేద్కర్ సంఘానికి ఆ భవనం అప్పగించడం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సంఘానికి,అంబేద్కర్ అభిమానులకి,అంబేద్కర్ వాదులకి,మండల ప్రజలకి ఉపయోగంలో ఉండాల్సిన అంబేద్కర్ భవనం నిరుపయోగంగా ఉందని ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని ఎమ్మెల్యే కి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి అంబేద్కర్ భవనం అప్పగించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది

# జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి



**అధికారులతో సమీక్ష సమావేశం. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 18 (జనంసాక్షి) :**హను మకొండ ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్,, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాల యాల అధికారులతో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహి స్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ల్లో టెస్టు లను నిర్వహిస్తు న్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన ంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థు లకు స్టెమ్ -60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తు న్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళాశాలల్లోనూ కోచింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, అధికారులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ కూన యాదగిరికి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి




**భీమదేవరపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవ రపల్లి మండలంలోని వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న కూన యాదగిరి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఆయనకు హెడ్ కాని స్టేబుల్ ర్యాంకు బ్యాడ్జ్ను అలంకరించారు. కార్యక్రమంలో సీపీ స్వయంగా యాదగిరికి ర్యాంకును పెట్టిన సీపీ ముల్కనూరు గ్రామానికి చెందిన యాదగిరి కర్తవ్య నిష్ఠ, ప్రజాసేవా పట్ల నిబద్ధతతో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఆయన పదోన్నతిపై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామానికి గర్వకారణంగా నిలిచారని అభినందనలు తెలిపారు.మరింత సేవాభా వంతో ప్రజల కోసం పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

# ఉద్యమకారుడు తోట రవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 18(జనంసాక్షి):** మలి దశ ఉద్యమ కారుడు తోట రవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. ఉద్యమ సమయంలో తెలంగాణ ద్రోహి వై.ఎస్.జగన్ మానుకోట పర్యటన సందర్భంగా మానుకోట రైల్వే స్టేషన్ కాల్పుల ఘటనలో బుల్లెట్ తాకి గాయపడ్డ మలిదశ ఉద్యమకారుడు తోట రవి ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలుసుకొని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కురవి మండలం రాజోలు గ్రామానికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం తోట రవి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత,కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి జంక్షన్‌లో ప్రమాదాల ముప్పు

● **అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన..**

**భీమదేవరపల్లి, నవంబర్ 18 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి కేంద్రంలోని ప్రధాన రహదారి ముల్కనూర్-హుస్నాబాద్ మార్గాలను కలుపుతున్న కీలక కూడలిలో ఏర్పడిన భారీ గుంతల్లో చేరిన మురుగునీరు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.వర్షాలు తగ్గినా రహదారి దుస్థితి మాత్రం మారకపోవడంతో రెండు చక్రాల వాహనదారులు ఆటో డ్రైవర్లు పాదచారులు ప్రతిరోజూ ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రయాణించాల్సి వస్తోంది. రహదారిపై ఏర్పడిన గుంతల్లో నీరు నిల్వ ఉండటం వాహనాలు జారి పడే ప్రమాదాన్ని పెంచుతుందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం,సాయంత్రం పీక్ అవర్‌లలో వాహన రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు మరింతగా అధికమవుతున్నాయి. ఇది మండలానికి ప్రధాన రహదారి. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ ఆఫీస్,పోలీస్ స్టేషన్ సహా కీలక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గం ఇదే.రోజూ అధికారులు ఈ రోడ్డునే వినియోగిస్తున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు కనిపించకపోవడం గ్రామస్థులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గత కొంతకాలంగా సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. చిన్నచిన్న వర్షాలు కురిసినా ఈ ప్రాంతం చెరువులా మారిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్ ఒక్కటే ఈ కీలక జంక్షన్‌లో రహదారిని అత్యవసరంగా మరమ్మతు చేసి స్థిరమైన డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. స్థానికుల ఆకాంక్షలపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది?





## వామ్మో...చలి పులి...!

ప్రజలు నిప్పుల నగల్లు పెట్టుకొని చలికాస్తూ కనిపిస్తున్నారు. ప్రజలు ఉదయం, రాత్రి వేళల్లో ఇండ్ల నుండి బయటకి రావాలంటేనే భయపడుతున్నారు. ఇలానే మరొక నాలుగు ఐదు రోజులు చలి తీవ్రతం మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చల్లి తీవ్రత బాగా పెరిగింది. మరి కొన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**చలి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి : చుంచుపల్లి వైద్యురాలు యమునా...**

గ్రామాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి వైద్యురాలు డాక్టర్ యమునా తెలిపారు. రెస్పిరెటరీ ఇన్ఫెక్షన్స్, సీజనల్ ఫ్లూ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జ్వరం దగ్గు గొంతు నొప్పి తడి ఆరిపోవడం నొప్పులు వంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయవద్దని అలాగే ముఖ్యంగా గర్భిణీలు, ఐదేళ్ల లోపు చిన్నారులు వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని సూచించారు.



## నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

**బెల్లంపల్లి, నవంబర్ 18, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ అవునూరి అంజయ్య నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అంజయ్య మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం, గంజాయి, డ్రగ్స్ మొదలైన పదార్థాల ఉపయోగించి తమ అమూల్యమైన జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చి వెళ్ళవద్దన్నారు. పరిసర ప్రాంత ప్రజలు, యువజనులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లల అభిరుచులను తెలుసుకుంటూ క్రమశిక్షణ గురించి పట్టించుకుని, మంచి జీవితాన్ని గడుపుతూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ సోమయ్య డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షున్ని పరామర్శించిన నాయకులు



**బెల్లంపల్లి, నవంబర్ 18, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ ను మంగళవారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి పరామర్శించారు. నెన్నెల మండలం మైలారం గ్రామంలో కొమ్ము రాజన్న యాదవ్ ను గత వారం రోజుల క్రితం కొంతమంది వ్యక్తులు కక్షపూరితంగా ఇంటిమీదికి వచ్చి దాడి చేశారు. కాగా దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గురునాదం మల్లాగౌడ్, గోలేటి సంధ్యారాణి, తమ్మినవేణి రాజేష్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**బెల్లంపల్లి, నవంబర్ 18, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటానికి నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసిన సందర్భంగా పాలాభిషేకం చేసినట్లు వారు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు గొప్ప అవకాశం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మెన శ్రీమతి దేవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ పుప్పాల అంజన్న, పంచాయతీ కో అప్షన్ సభ్యుడు గడ్డం సాంబమూర్తి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పత్తి సోయా రైతుల పట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వీడాలి



**నెరడిగొండ నవంబర్18(జనంసాక్షి) :** పత్తి సోయాబిన్ పంట రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సోమవారం రోజున పత్తి సోయాబీన్ రైతులకు మద్దతుగా పోరాట బాటలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మండల బిఆర్ఎస్ నాయకులతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు కలసి రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు.అనంతరం అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్నీ పరిశీలించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు రైతులకు ధైర్యం చెప్పారు.పత్తి తేమ12% శాతం మించి ఉంటే పత్తి కొనుగోలు చేయమని సీసీఐ ప్రకటించడం దారుణంగా ఉందని,కపాస్ కిషాన్ యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పత్తి రైతులపై సీసీఐ నిబంధనలు పెట్టడం విడ్డురంగా ఉందని అన్నారు.రైతులకు ఐక్యం చేసి ప్రతిగింజ కొనుగోలు చేసే వరకు ఉద్యమం చేస్తామని తెలిపారు.

# పార్టీ కార్యకర్తలకు జాన్సన్ నాయక్ పరామర్శ



**కడెం, నవంబర్ 18(జనం సాక్షి) :** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన,కడం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదాసు నాగేష్, ఇటీవల కంటి శస్త్ర చికిత్స వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నడు విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ వారిని పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదుపరి అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు లక్కవత్తుల రాజు, కాలు శస్త్ర చికిత్స చేసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన దానవీర బుచ్చన్న, మరియు దానివేని మల్లేష్,గార్ల అమ్మగారు ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని శివయ్య, కుమ్మరి రంజిత్, కమ్మల స్వామి, కసుల రాజేష్, బొంగు చిన్న వెంకన్న, పెద్దోళ్ల నర్సయ్య పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన్ భాగీదారి అవార్డు

భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.

అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి పాల్గొన్నారు. వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ ఖ్యాతి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అధికారులు, సిబ్బంది, గ్రామస్థాయి బృందాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యం వల్లే ఈ గౌరవం సాధ్యమైంది. ఈ అవార్డు మనందరి కృషికి ప్రతిఫలం" అని పేర్కొన్నారు. అవార్డు స్వీకరణలో డీఆర్‌డీఏ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. నిర్మల్ జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ మరియు కిషోర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు నిర్మల్ జిల్లా సాధించిన ఈ జాతీయ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాలకు దూరంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ



**నిర్మల్ బ్యూరో, నవంబర్18(,జనంసాక్షి):** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో నాశ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మత్తు పదార్థాలకు ఎవరూ బానిస కాకూడదని, ఇతరులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజాన్ని దారితప్పిస్తాయని, అందరూ కలిసి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మీ రాజు, మేనేజర్ అనూఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్లు దేవదాసు, ప్రవీణ్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ డిడి దేశీరాం నాయక్..

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన గెజిటెడ్ హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్ల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ శిబిరాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోత్ దేశీరాం నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం నిర్వహణ విధానం, పాఠ్య విషయాలు, మాడ్యూల్స్‌పై ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లతో డిప్యూటీ డైరెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండవ దఫాగా మొత్తం ఐదు సెంటర్ల ద్వారా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణ ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునేలా శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ



## ఆర్థిక సాయం అందజేత

**కాసిపేట నవంబర్ 18 (జనం సాక్షి) :** కాసిపేట మండలం లోని పెద్దన పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకపుగూడెం గ్రామానికి చెందిన లక్ష్మి గ్రామ సంఘంలోని సాయిరాం సంఘం సభ్యురాలు అయిన లవుడం కళ భర్త లవుడం సత్యం గత నెల 12తేదీన రోడ్ ప్రమాదంలో తలకు ,నడుముకి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వారిది నిరుపేద కుటుంబం కాబట్టి సంఘం సభ్యులు స్పందించి వారికి ఆర్థిక సహాయం మొత్తం 5750 రూపాయలు , మరియు మాజీ సర్పంచ్ వేముల కృష్ణ తాను 2000 మొత్తం కలిసి 7750 రూపాయలను వారి పిల్లలకు అందజేసి ఉదారత చాటుకున్నారు ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు విజయ, లక్ష్మి, సిసి, లక్ష్మీ, సిఏ రాజు పాల్గొన్నారు.



## కరపత్రం ఆవిష్కరణ



**పాలకుర్తి, నవంబర్ 18(జనం సాక్షి)** ఈ నెల 27న జనగాం జిల్లా కేంద్రంలో జరిగే హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ కరపత్రాలను మంగళవారం మండలంలోని ఈరవెన్నులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్లి బాస్కర్, అనుముల మహేందర్, సునీల్, రఘు, సాయి, కొంరయ్య, ఉపేందర్ ఉన్నారు.

## నేడు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చెన్నారావుపేట, నవంబర్ 18 (జనం సాక్షి):** నేడు బుధవారం అమీనాబాద్ సొసైటీ పరిధిలో గల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, సొసైటీ సీఈవో పులి రమేష్ మంగళవారం తెలిపారు. అమీనాబాద్, ఎల్లయ్యగూడెం, పాపయ్యపేట, భోజేరువు, తిమ్మరాయిని పహాడ్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన

**పెద్దవంగర నవంబర్ 18(జనం సాక్షి) :** విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పెద్దవంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల బారిన పడితే, గుట్కాపాన్, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు అయితే జరిగే అనర్థాల గురించి వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుపై శ్రద్ధ పెట్టాలని నేటి ఆధునిక యుగంలో చదువుకున్న ప్రాముఖ్యత గురించి వివరిస్తూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని,క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. సెల్ ఫోన్ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు.నేటి సమాజంలో సైబర్




నేరాలు,ఓటిపి మోసాలు, ఆర్థిక నేరాలు, మేధ మోసాలు, ఉద్యోగం పేరిట మోసాలు జరుగుతున్నాయని కొత్త పద్ధతుల ద్వారా సైబర్ క్రైమ్ జరుగుతుందని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్, ఉపాధ్యాయులు రమేష్ , కుమార్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, సురేందర్ , సమ్మయ్య , సోమయ్య, రామతార, కానిస్టేబుల్ కళ్యాణ్ ,సిఆర్పి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ..

**చెన్నారావుపేట, నవంబర్ 18 (జనం సాక్షి):** వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. వయవృద్ధుల సంక్షేమ దినోత్సవంను పురస్కరించుకొని వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. వయోవృద్ధులను ఎవరు చిన్నచూపు చూడకూడదని వయవృద్ధుల సమస్యల కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, కార్యదర్శి, కవి ములుక సాంబయ్య, ట్రెజరర్ వరంగంటి కుమారస్వామి,




మాజీ జెడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, కంది నారాయణరెడ్డి, కాసుల నరసింహ చారి, ముత్యం సాంబయ్య, ఉపేంద్ర చారి, సత్తయ్య, సమ్మిరెడ్డి, కృష్ణమూర్తి, సారయ్య, లింగయ్య, రామ్ రెడ్డి, ఆనందం, మంజుల, వీరయ్య, నరసయ్య, విజయ, దేవమ్మ, బిక్షపతి, కొమురయ్య, సాంబయ్య, మల్లేష్, భారతి, ఆగయ్య పాల్గొన్నారు.

## స్నేహ స్టేట్ లెవెల్ సమ్మెటుకు చెన్నారావుపేట విద్యార్థినిలు

**చెన్నారావుపేట, నవంబర్ 18 (జనం సాక్షి):** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ యునెసెఫ్ వారి సహకారంతో స్నేహ సంఘాలు 14 నుండి 18 సంవత్సరాల బాలికల కోసం స్నేహ సంఘాలను గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బాలల దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, సెర్ప్ ప్రాజెక్టు సీఈవో దివ్య దేవరంజన్, అడిషనల్ సీఈవో కాంతాయని, యునెసెఫ్ రాష్ట్ర అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన స్నేహ స్టేట్ లెవెల్ సమ్మెటు కార్యక్రమానికి చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థినిలు హాజరయ్యారు. హాజరైన



విద్యార్థినిలను అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ తిలక్ గౌడ్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో 50 మంది విద్యార్థినీలలో చెన్నారావుపేట నుండి 10మంది విద్యార్థినిలకు అవకాశం కల్పించడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినిలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, సుజాత, మాణిక్యం, మంజుల, బాబు, రజిత, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఎండి. ఆస్మా, వివిధ గ్రామాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, విద్యార్థినులు చైతన్య, ఎండి. షబాన, రాజేశ్వరి, అనిత, అశ్విత, ఐశ్వర్య, సింధుజ , తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** నషాముక్తి అభియాన్ లో భాగంగా శ్రీరాంపూర్ లోని ఐటిఐ కాలేజ్ విద్యార్థులకు ఎస్ ఐ సంతోష్ మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నషాముక్తి అభియాన్ అనేది మత్తు పదార్థాల నుండి ప్రజలను దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి నిర్వహించే ప్రభుత్వ అవగాహన కార్యక్రమని,ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్ములన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## అడెల్లి మహా పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న రామ్ నాథ్

**నిర్మల్ రూరల్, నవంబర్18 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ మహా పోచమ్మ దేవాలయాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్ నాథ్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ నాథ్ మాట్లాడుతూ నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృషితో అడెల్లి పోచమ్మ దేవాలయం సుందరంగా నిర్మించబడిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ పున ప్రారంభ,ప్రతిష్టాపన కార్యక్రమం జరగడం అదృష్టమని తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో నిర్మల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గణేష్, నాయకులు బండారి ప్రకాష్,రమేష్,దశరథ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు



## చెన్నారావుపేట అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదు...

### చెన్నారావుపేట మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు..

**చెన్నారావుపేట, నవంబర్ 18 (జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామంలో జరుగుతున్న ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డురామని మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో వృద్ధుల సంక్షేమం సంఘ భవనం కోసం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దగ్గరికి వెళ్లినది వాస్తవం కాదా అన్నారు. ఇప్పుడు వారు మాట మార్చి కమ్యూనిటీ హాల్ పేరుతో కొత్తగా డ్రామాలు ఆడుతున్నారన్నారు. 17న కమిటీ హాల్ నిర్మాణం కోసం ప్రొసీడింగ్ వచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రొసీడింగ్ కాపీలను ప్రజలకు చూపించాలన్నారు. ప్రొసీడింగ్ కాపీలను చూపిస్తే ముక్కు నేలకు రాస్తామని సవాల్ విసిరారు. ప్రొసీడింగ్ కాపీలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాక గ్రామంలోని స్మశాన వాటిక అధ్వానంగా మారిందని సెంట్రల్ లైటింగ్, వీధుల్లో లైటింగ్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడిన పట్టించుకునే వారే లేరని ప్రశ్నించారు. సైడ్ కాలువలు అద్వానంగా మారి దుర్గన్న వెదజల్లుతున్నాయన్నారు. ప్రజలకు కావలసిన సమస్యలను గ్రామంలో వెంటనే పరిష్కరించాలని మినరల్ వాటర్ ప్లాంట్ ను వెంటనే తెరిపించాలని ఆయన కోరారు.

